http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 31 మే 2025

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు



- కేసీఆర్ మౌనం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారి తీస్తోంది.
- ఆయన నిర్ణయాల్లోని ఊగిసలాట, స్పష్టత లేకపోవడం వల్ల పార్టీ శ్రేణులు మూడు గ్రూపులుగా విడిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.
- నిజానికి, ఈ మూడు శక్తులు కలిసికట్టుగా ఉంటేనే బీఆర్ఎస్ బలంగా ఉంటుంది
- పార్టీని పటిష్టపరచాల్సిన సమయంలో, అంతర్గత గ్రూపు రాజకీయాలతో బీఆర్ఎస్ బలహీనపడుతోంది
- అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయం తర్వాత పార్టీ గాడి తప్పినట్లు, అంతర్గత లుకలుకలు బయటపడినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.

# బీఆర్ఎస్ మూడు ముక్కలు?

## బీఆర్ఎస్ పార్టీలో మూడు కుంపట్లు..

3

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయం తర్వాత పార్టీ గాడి తప్పినట్లు, అంతర్గత లుకలుకలు బయటపడినట్లు స్పష్టంగా అర్థమవుతోంది. కేసీఆర్ కుటుంబ సభ్యుల మధ్యనే ఆధిపత్య పోరు నడుస్తుండడంతో పార్టీలోని కీలక నేతలతో సహా కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. కవిత రాసిన లేఖ ఈ గ్రూపు తగాదాలకు కొత్త మలుపునిచ్చింది. కవిత అమెరికా పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో నాటకీయంగా ఈ లేఖ లీక్ కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ లీకు వెనుక ఎవరున్నారనేది పక్కన పెడితే, అసలు కవిత పార్టీకి సంబంధించిన అంశాలపై లేఖ రాయాల్సినంత తీవ్రమైన పరిస్థితులు బీఆర్ఎస్ లో ఏర్పడ్డాయనేదే ఇక్కడ కీలకం.



## మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..

- పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని మోదీ
- ఆపరేషన్ సిందూర్‌లో మన దళాలు నిమిషాల వ్యవధిలో మెరుపు వేగంతో వారిని అణిచేశాయి
- పాక్ ఉగ్రస్థావరాల్ని నేలమట్టం చేయడమే కాదు, నిమిషాల వ్యవధిలోనే పాక్ వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేశాయి
- పాకిస్తాన్‌తోపాటు ప్రపంచ దేశాలు ఆపరేషన్ సిందూర్ పవర్‌ని చూశాయి
- ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల చరిత్ర ముగిసిపోతుంది.

# ట్రంప్‌కు భయపడే యుద్ధం ఆపేశారా?

- ఈటెల బీజేపీలో ఉంటూ బీఆర్ఎస్ కోసం పనిచేస్తున్నారు
- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్
- కేసీఆర్, కిషన్ రెడ్డిల లోపాయకారి ఒప్పందంతోనే బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించారు
- బీజేపీలో ఎవరికి ఎంత ప్యాకేజ్ అందిందో బహిర్గతం చేయాలన్నారు
- యుద్ధం అంటే ఇంధిరా గాంధీ గుర్తుకు వస్తారు.



హైదరాబాద్

బీఆర్ఎస్, బీజేపీ ఒప్పందాన్ని ఎమ్మెల్సీ కవిత బహిర్గతం చేశారంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ధ్వజమెత్తారు. కేసీఆర్, కిషన్ రెడ్డిల లోపాయకారి ఒప్పందంతోనే బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించారంటూ విమర్శలు గుప్పించారు మహేష్ గౌడ్. ముందుగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ అధినాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీలో ఎవరికి ఎంత ప్యాకేజ్ అందిందో - మిగతా3లో



## బడే మియా మాటలకు చోటే మియా వత్తాసు

- కాంగ్రెస్ నేతలు.. దేశ సైనికుల పోరాటాలను తక్కువ చేసేలా మాట్లాడటం బాధాకరమన్నారు.
- దేశ భద్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారు
- దేశ ప్రజలు ముక్త కంఠంతో ఖండించాలి
- రేవంత్ మన పాకిస్తాన్ అని మాట్లాడారు.
- కాంగ్రెస్ హయంలో వందల ఉగ్రవాద కార్యక్రమాలు జరిగాయి
- దేశంలో ఎన్నో వరుస పేలుళ్లు జరిగాయి.
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



## భారత్‌ను ఆపాలని పాక్ ప్రపంచ దేశాలను వేడుకుంది

- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్
- 'మన దేశం శక్తిమంతమైన దాడులు చేయడంతో భారత్‌ను ఆపాలని పాకిస్థాన్ ప్రపంచదేశాలను వేడుకుంది
- మన నిబంధనల ప్రకారమే సైనిక చర్యలను ఆపేశాం
- ఆపరేషన్ సమయంలో నేవీ పాత్ర అద్భుతమైనది

# బీఆర్ఎస్ నిఘా నీడలో కవిత పర్యటన

- బీఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా కవిత పర్యటనవైపు కన్నెత్తి చూడని పరిస్థితి.
- మర్యాదపూర్వంగానూ నేతలు మొహం చూపలేదు
- కేవలం దాసరి ఉష మాత్రమే కాసేపు వచ్చి వెళ్లినట్లు తెలుస్తోంది.
- సొంత మీడియా ప్రతినిధులతో పర్యటన మొత్తాన్ని చిత్రీకరించాలని ఆదేశం
- న్యూస్ అవసరం లేదని.. కవిత వెంట ఎవరెవరు ఉన్నారో వివరాలు ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం



మంచిర్యాల

జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటనపై బీఆర్ఎస్ అధిష్టానం పూర్తిస్థాయిలో నిఘా పెట్టింది. పార్టీకి సంబంధించి నేతలు ఎవరెవరు వెళ్తున్నారనే దానిపై ఆరా తీసింది. సొంత మీడియా ప్రతినిధులతో పర్యటన మొత్తాన్ని చిత్రీకరించాలని ఆదేశించింది. న్యూస్ అవసరం లేదని.. కవిత వెంట ఎవరెవరు ఉన్నారో వివరాలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే పార్టీకి సంబంధించి నాయకులు ఎవరూ కూడా కవిత పర్యటనకు - మిగతా3లో

## బీఎస్ఎఫ్ దెబ్బకు.. పాక్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే!

- సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయి
- బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉంది
- భారత సరిహద్దులో ఎటువంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లే
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం
- మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి
- హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం



# మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..

**పాట్నా:** పహల్గాం నిందితుల్ని మట్టిలో కలిపేస్తానని ఆరోజు మాట ఇచ్చా.. ఇచ్చిన మాట ప్రకారం ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదాల్ని హతమార్చాం' అని ప్రధాని మోదీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోదీ బీహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి బీహార్‌లో పర్యటించిన సమయంలో మీకు హామీ ఇచ్చా. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడింది. వాళ్ల వెనకున్నది ఎంతటి వారినైనా ఉపేక్షించబోనని. మీకు మాట ఇచ్చినట్లుగా ఆపరేషన్ సిందూర్‌తో పహల్గాం ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపాం. ఆ నాడు మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని బీహార్ గడ్డపై అడుగుపెట్టా. ఆపరేషన్ సిందూర్‌లో మన దళాలు నిమిషాల వ్యవధిలో మెరుపు వేగంతో వారిని అణిచేశాయి. పాక్ ఉగ్రస్థావరాల్ని నేలమట్టం చేయడమే కాదు, నిమిషాల వ్యవధిలోనే పాక్ వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేశాయి. పాకిస్థాన్‌తోపాటు ప్రపంచ దేశాలు ఆపరేషన్ సిందూర్ పవర్‌ని చూశాయి. ఉగ్రవాదంపై మా పోరు ఆగదు. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల చరిత్ర



ముగిసిపోతుంది. చాలా జిల్లాలు మావోయిస్టుల ప్రభావం నుంచి బయటపడ్డాయి. ఇది నయా భారత్. ఇదే భారత్‌కు కొత్త బలం అని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేస్తాం.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత బీహార్‌లో ప్రధాని మోదీ "మిత్రులారా.. బిహార్ గడ్డపై నుంచి మొత్తం ప్రపంచానికి చెబుతున్నా: ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్నవారిని మట్టిలో కలిపేస్తాం. వాళ్లు ఎక్కడ దాగి ఉన్నా సరే గుర్తించి, బంధించి, శిక్షిస్తాం. ప్రపంచం అంచుల దాకా వారిని వేటాడుతాం. కలలో కూడా ఊహించలేని విధంగా శిక్ష విధిస్తాం. ఉగ్రవాదులెవరూ తప్పించుకోలేరు. ముష్కర మూకలను చట్టం ముందు నిలబెట్టడం తథ్యం. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం కుట్రదారుల వెన్నువిరచడం ఖాయం. శిక్ష తప్పనిసరిగా ఉంటుందన్న సంగతి గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో మన దేశమంతా ఒకే మాటపై ఉంది. మానవత్వాన్ని విశ్వసించే వారంతా మన వెంటే ఉన్నారు. ఉగ్రవాదుల హేయమైన చర్య మనసున్న ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారికి దేశమంతా మద్దతుగా నిలుస్తోంది. ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదు. ఈ ప్రతికూల సమయంలో మనకు అండగా నిలిచిన ప్రపంచ దేశాల నేతలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా" అని ప్రధాని మోదీ అన్నారు.

# భారత్‌ను ఆపాలని పాక్ ప్రపంచ దేశాలను వేడుకుంది

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత నౌకాదళానికి చెందిన విమాన వాహకనౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను శుక్రవారం కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన అక్కడి అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'మన దేశం శక్తిమంతమైన దాడులు చేయడంతో భారత్‌ను ఆపాలని పాకిస్థాన్ ప్రపంచదేశాలను వేడుకుంది. మన నిబంధనల ప్రకారమే సైనిక చర్యలను ఆపేశాం. ఆపరేషన్ సమయంలో నేవీ పాత్ర అద్భుతమైనది. పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాద స్థావరాలను వైమానిక దళం నేలమట్టం చేసింది. అదే సమయంలో మన నావికాదళం సముద్రంలో చూపిన సంసిద్ధత పాక్ నావికాదళాన్ని ఎక్కడికీ కదలనీయకుండా చేసింది. మీ ముందస్తు మోహరింపుతో




పాక్ ధైర్యంపై దెబ్బకొట్టారు. మీరు పాక్‌పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదు. మీ సన్నద్ధతే దాయాదికి గట్టి హెచ్చరిక. భారత నావికాదళ శక్తిని, సైనిక చర్యలను, సామర్థ్యాలను చూసి శత్రుదేశం భయాందోళనకు గురైంది' అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని.. ఇచ్చింది విరామమేనని పేర్కొన్నారు. పాక్ మరో తప్పు చేస్తే ఈసారి కోలుకునే అవకాశమే లేకుండా గట్టిగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించి పాక్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే పాక్ ప్రతిస్పందనను నావికాదళం పసిగట్టి.. తమ సంసిద్ధతను గణనీయంగా పెంచడానికి పలు చర్యలు తీసుకుంది. పాక్‌లోని కరాచీ పోర్టు లక్ష్యంగా ఐఎన్ఎస్ విక్రాంత్ బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను మోహరించింది.

# పాక్‌లో ఉగ్రవాదులు హతమైతే సంతాపమా?

ఇంటర్నెట్‌డెస్క్: ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియా కు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఉగ్రవాద దాడుల బాధితులపై సానుభూతి వ్యక్తపరచకుండా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడం మమ్మల్ని నిరాశ పరిచింది. మా ఆత్మరక్షణ హక్కును మాత్రమే మేము వినియోగించుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోంది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే మా విధానాలు ఉంటాయి' అని థరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని థరూర్ వెల్లడించారు.



ఈసందర్భంగా పాక్‌లోని మొత్తం రక్షణ పరికరాల్లో 81శాతం చైనా నుంచి అందుతున్నవేనని తెలిపారు.

**ముష్కరులను ఎగదోస్తే ఉగ్ర నరసింహావతారమే**

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత్ ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించి.. పాక్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. ఈ దాడుల్లో 170 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. దీనికి పాక్ సైన్యం స్పందించి.. మనపై ప్రతిదాడులకు దిగింది. వాటిని మన బలగాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయి. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుంది.

# యూపీలో దారికొస్తున్న నేరస్తుల ముఠాలు

**లక్నో :** యూపీ పోలీసులు మరోసారి నేరస్థులపై తమ వైఖరిని కఠినతరం చేశారు. గత 24 గంటల్లోనే పోలీసులు 14 ఎన్‌కౌంటర్‌లు నిర్వహించారు. వీటిలో లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు చెందిన ఒక పేరు మోసిన నేరస్థుడిని పోలీసులు హతమార్చగా, మిగిలిన 13 కేసుల్లో నేరస్థులను కాళ్లపై కాల్చి పట్టుకున్నారు. పోలీసుల ఈ చర్య కారణంగా నేరస్థులలో భయాందోళనలు నెలకొన్నాయి. పరిస్థితి ఎలా ఉందంటే, పదుల సంఖ్యలో నేరస్థులు చేతులు పైకెత్తి పోలీసుల ముందు లొంగిపోయారు. లారెన్స్ గ్యాంగ్ దుండగుడు నవీన్‌ను ఉత్తరప్రదేశ్ పోలీసుల ఎస్‌టిఎఫ్, ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. నవీన్ లారెన్స్ గ్యాంగ్‌లో షార్ప్ షూటర్. అతనిపై ఢిల్లీ, యుపిలో అర డజనుకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలోనే యుపి ఎస్టీఎఫ్ కు ఒక సమాచారం అందింది. ఆపై ఢిల్లీ పోలీసులతో కలిసి ఎస్టీఎఫ్ హాపూర్ లోని కొత్వాలి ప్రాంతంలో ఈ నేరస్థుడిని చుట్టుముట్టింది. ఈ సమయంలో, నవీన్ పోలీసు బృందంపై కాల్పులు జరిపాడు. కానీ అప్పటికే అప్రమత్తమైన పోలీసు బృందం ప్రతీకారం తీర్చుకుని అతన్ని చంపింది. యుపి పోలీసులు రాజధాని లక్నో నుండి ఎన్‌కౌంటర్ ప్రారంభించారు. ఇక్కడ పోలీసులకు ఒక రహస్య నేరస్థుడు కమల్ కిషోర్ గురించి ఒక సమాచారం అందింది. అతను 5 సంవత్సరాల అమాయక బాలికపై అత్యాచారం చేసి పరారీలో ఉన్నాడు. అందించిన సమాచారం ప్రకారం, మదేగంజ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో పోలీసులు అతన్ని చుట్టుముట్టడానికి ప్రయత్నించారు. ఈ సమయంలో, ఈ నేరస్థుడు పోలీసులపై కాల్పులు జరుపుతూ పారిపోయేందుకు యత్నించాడు. ఈ పరిస్థితిలో, పోలీసులు కూడా ప్రతీకార కాల్పులు జరిపి అతన్ని పట్టుకున్నారు.



సీతాపూర్ జిల్లాలోని కామియాపూర్ నివాసి అయిన ఈ నేరస్థుడు ఇక్కడి ఆనకట్ట సమీపంలోని మురికివాడల్లో నివసిస్తున్నాడు. మరోవైపు, ఘజియాబాద్ పోలీసులు ముఖాముఖి ఎన్‌కౌంటర్‌లో పేరుమోసిన దొంగను కూడా పట్టుకున్నారు. జలౌన్ నేరస్థులలో పోలీసుల భయం కనిపించింది. ఇక్కడ కొంచ్‌లోని నవీన్ జ్యువెలర్స్ దుకాణంలో దోపిడీకి పాల్పడిన ఇద్దరు నేరస్థులను పోలీసులు చుట్టుముట్టారు. పోలీసులు ఈ నేరస్థులను లొంగిపోవాలని కోరారు. కానీ రాజేంద్ర కుష్వాహా కుమారుడు గోలు అలియాస్ అజయ్ కుష్వాహా అనే నేరస్థుడు పోలీసులపై కాల్పులు జరిపాడు. అటువంటి పరిస్థితిలో, పోలీసులు కూడా కాల్పులు జరిపారు. అయితే అజయ్ కాలిపై తూటా దిగింది. అతనిపై కాల్పులు జరపడం చూసి, అతని స్నేహితుడు రాము కుష్వాహా వణికిపోయాడు. అతనే చేతులు పైకెత్తి లొంగిపోయాడు. యుపి పోలీసుల అనేక ఇతర జిల్లాల్లో ఎన్‌కౌంటర్‌కు పాల్పడ్డారు. ఉన్నావ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పోలీసులు ఒక నేరస్థుడిని అరెస్టు చేశారు. అయితే మరో ఇద్దరు నేరస్థులు తప్పించుకోగలిగారు. అదేవిధంగా, బులంద్‌షహర్‌లో, 6 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని ఖుర్జా దేహత్ పోలీసులు ఎన్‌కౌంటర్ సమయంలో అరెస్టు చేశారు. బాగ్‌పత్ పోలీసులు ఇద్దరు చైన్ స్నాచర్లను అదుపులోకి తీసుకున్నారు. బుధవారం రాత్రి, ఆగ్రా పోలీసులు ఒక నేరస్థుడిని కాలిపై కాల్చి పట్టుకున్నారు. మరోవైపు, ఝాన్సీలో, మాత్ కొత్వాలి పోలీసులు రూ. 25,000 బహుమతిని ప్రకటించిన నేరస్థుడిని ఎదుర్కొన్నారు. అదే సమయంలో, బల్లియా పోలీసులు ఒక గంట వ్యవధిలో రెండు ఎన్‌కౌంటర్లలో ఇద్దరు నేరస్థులను అరెస్టు చేశారు. సహారన్‌పూర్ భట్టా మునిమ్‌ను దోచుకున్న దుండగులను ఉత్తరప్రదేశ్‌లోని షామ్లి యూనిట్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో పట్టుకున్నారు. ఇదిలా ఉండగా, ఎన్‌కౌంటర్ సమయంలో హాపూర్ పోలీసులు నలుగురు దుండగులను అరెస్టు చేశారు. నేరస్థులలో ఒకరి కాలులో బుల్లెట్ దిగింది. కాగా, మరో నేరస్థుడు కాల్చి చంపారన్న భయంతో లొంగిపోయాడు. మరోవైపు, ముజఫర్ నగర్‌లో, పోలీసులు ముగ్గురు దుండగులను కాలిపై కాల్చి అరెస్టు చేశారు. అదే క్రమంలో, లక్నోలోని అలంబాగ్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో ఒక నేరస్థుడిని అరెస్టు చేశారు.

## బీఎస్ఎఫ్ దెబ్బకు.. ది
## పాక్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే!



**ఇంటర్నెట్ డెస్క్:** పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు కురిపించారు. ఇటీవల చేపట్టిన సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. "ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటువంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు.

**త్వరలో ప్యాకేజీ..**

జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీవల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటుంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

## సీబీఐ వలలో ఈడీ డిప్యూటీ డైరెక్టర్ రఘువంశీ



**ఒడిశా:** లంచం తీసుకుంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) డిప్యూటీ డైరెక్టర్ రఘువంశీ సీబీఐ వలకు చిక్కారు. రూ.20 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు 2013 బ్యాచ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) అధికారి అయిన రఘువంశీ, ఓ మైనింగ్ కేసుకు సంబంధించి.. భువనేశ్వర్‌కు చెందిన ఓ వ్యాపారి వద్ద నుంచి రూ. 20 లక్షల లంచం తీసుకుంటూ సీబీఐకి చిక్కారు. ఏడాదిన్నరగా రఘువంశీ భువనేశ్వర్ జోనల్ కార్యాలయంలో ఈడీ డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రఘువంశీని అరెస్ట్ చేసిన అధికారులు.. భువనేశ్వర్‌లోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో విచారిస్తున్నారు.

## నన్ను బెదిరించి క్షమాపణలు చెప్పించలేరు

**ఢిల్లీ:** కన్నడ భాష వివాదంపై ప్రముఖ నటుడు కమల హాసన్ స్పందించారు. కన్నడ భాష వివాదంపై క్షమాపణలు చెప్పేందుకు నిరాకరించారు. నన్ను బెదిరించి క్షమాపణ చెప్పించలేరు. కన్నడపై నా ప్రేమ నిజం. అజెండా ఉన్నవారికి మాత్రమే నా మాటలపై అభ్యంతరం' అని వ్యాఖ్యానించారు. కన్నడ సినిమాలపై ఇటీవల చేసిన



వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలనే డిమాండ్లను కమల్ హాసన్ శుక్రవారం తోసిపుచ్చారు. తాను తప్పు చేసి ఉంటేనే క్షమాపణ చెబుతానని, ప్రస్తుత వివాదం అలాంటి కాదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది తన జీవన విధానం. దీనిలో ఇతరులు జోక్యం చేసుకోవద్దని కోరారు. తప్పు చేస్తే నేనే క్షమాపణ చెబుతాను. నేను తప్పు చేయకపోతే క్షమాపణ చెప్పను. ఇది నా జీవనశైలి. దయచేసి దాన్ని చెడగొట్టకండి. మనదేశం ప్రజాస్వామ్య దేశం. నేను చట్టం. న్యాయాన్ని నమ్ముతాను' అని ఆయన అన్నారు

## అపార్ట్‌మెంట్ కిటికీ నుంచి 500 నోట్ల వర్షం..
## ఏమైందో తెలిసే లోపే ట్విస్ట్..

**భువనేశ్వర్:** ఒక ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించిన ఆస్తులు బయటపడ్డాయి. భారీ అవినీతి తిమింగలం విజిలెన్స్‌కు చిక్కింది. విజిలెన్స్ అధికారులు తన ఇంటికి వస్తున్నారన్న విషయం తెలుసుకుని సదరు అధికారి.. ఇంట్లోని నోట్ల కట్టలను కిటికీలోంచి



బయటపడేశాడు. ఆ కరెన్సీ నోట్ల వర్షంతో స్థానికులు అవాక్కయ్యారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలో బైకుంఠనాథ్ సారంగి చీఫ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు.. సోదాలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం ఉదయం నుంచి ఒడిశాలోని అంగుల్, భువనేశ్వర్, పూరిలోని పిపిలి సహా మొత్తం ఏడు ప్రాంతాల్లోని సారంగి నివాసాలు, కుటుంబ సభ్యులు, సన్నిహితుల ఇళ్లలో అధికారులు ఏకకాలంలో దాడులు చేపట్టారు.

# బడే మియా మాటలకు చోటే మియా వత్తాసు'



**ఢిల్లీ :** పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో భాగంగా భారత సైన్యం సామర్థ్యాన్ని దేశ ప్రజలు పండుగ చేసుకుంటుంటే, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలు మాత్రం అపహాస్యం చేసేలా మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు.. దేశ సైనికుల పోరాటాలను తక్కువ చేసేలా మాట్లాడటం బాధాకరమన్నారు. భారత్‌కు చెందిన రఫెల్ యుద్ధ విమానాలు ఎన్ని కూలాయని రాహుల్ అడగటం నిజంగా సిగ్గుచేటన్నారు. ఈరోజు(శుక్రవారం) ఢిల్లీ నుంచి మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి.. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

'రాహుల్ అడగాల్సింది.. ఎన్ని రఫెల్ విమానాలు కూలాయి అని కాదు.. ఎంతమంది ఉగ్రవాదులు చనిపోయారు అని అడిగితే బాగుండు. ఎన్ని రఫెల్ విమానాలు కూలాయి లెక్క చెప్పండి అని.. రాహుల్ రేవంత్ లు అడుగుతున్నారు. రాహుల్ కు 55 ఏళ్లు వచ్చినా, ఇంకా మెచ్యూరిటీ రాలేదు. బడే మియా మాటలకు వత్తాసుగా, చోటే మియా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. సైనికుల సాహసాన్ని అవమానిస్తున్నారు. ఇప్పటికే ఎంపీల బృందాలు .. ప్రపంచంలోని అన్ని దేశాలు తిరుగుతున్నారు. పాక్ వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియచేస్తున్నారు. రాహుల్, రేవంత్ ల మాటలను దేశ ప్రజలు చూస్తున్నారు. ఢిల్లీలో రేవంత్ మూడు రోజులు ఉన్నా.. రాహుల్ దర్శనం దక్కలేదు.. అవమానానికి గురై వెనక్కి పోయారు. భారత సైనికులను తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం

దేశ భద్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారు. దేశ ప్రజలు ముక్త కంఠంతో ఖండించాలి. రేవంత్ మన పాకిస్తాన్ అని మాట్లాడారు. రాహుల్ ప్రధాని అయి ఉంటే.. పీఓకేను స్వాధీనం చేసుకుంటారు అని రేవంత్ వ్యాఖ్యానిస్తున్నారు. ఈ జన్మలో రాహుల్‌కు ప్రధాని అయ్యే అవకాశం రాదు. పాక్ ఎటువంటి దాడులు చేసినా, మోదీ సర్కార్ ఊరుకోలేదు. ఎప్పటికప్పుడు దాడులు చేస్తూనే ఉన్నాం

కాంగ్రెస్ హయంలో వందల ఉగ్రవాద కార్యక్రమాలు జరిగాయి. దేశంలో ఎన్నో వరుస పేలుళ్లు జరిగాయి. రాహుల్ దుర్బుద్ధి తో మాట్లాడుతున్నారు. మనదేశం పాక్, చైనాలతో యుద్ధం వచ్చినా.. ఉద్రిక్త పరిస్థితులు వచ్చినా ప్రజలందరూ రాజకీయాలు.. కులాలు.. మతాలు పక్కన పెట్టి ఒక్కటిగా నిలబడ్డారు పహల్గామ్ ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని ప్రజలంతా ఆకాక్షించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఉగ్రవాదులను అంతం చేసేందుకు ఆపరేషన్ సింధూర్ చేపట్టాం,. ఆపరేషన్ సింధూర్ ఎవరికి తెలియని సంఘటన కాదు. ప్రతి క్షణం ఎప్పటికప్పుడు అందరికీ తెలుసు. ఆపరేషన్ సింధూర్ లో 23 నిమిషాల్లో.. పాక్ ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశారు. పాక్ ప్రదానితో కూడా ఒప్పుకున్నారు. పాక్ పై చేసిన దాడుల వీడియోలు ప్రపంచం ముందు సైన్యం పెట్టింది' అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ వ్యవహారం..

# తెలంగాణ ప్రభుత్వ కీలక ప్రకటన






**హైదరాబాద్:** మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ సంచలన ఆరోపణల వ్యవహారంపై విచారణ ముగిసిందని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ అంశంపై తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ శుక్రవారం మాట్లాడారు. "మిస్ ఇంగ్లండ్ మ్యాగీపై తెలంగాణ ప్రభుత్వ విచారణ ముగిసింది. అయితే ఆమె విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోదు. మిస్ వరల్డ్ నిర్వాహకులు లండన్‌లో కేసు వేశారు. ఆమెపై యూకే ప్రభుత్వమే లీగల్ చర్యలు తీసుకుంటుంది" అని జయేష్ రంజన్ స్పష్టం చేశారు. వ్యక్తిగత, నైతిక కారణాలను చూపుతూ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి నిష్క్రమిస్తూ మిల్లా మ్యాగీ స్వదేశానికి తిరిగి వెళ్లిపోయారు. ఆపై ఆమె బ్రిటిష్ టాబ్లాయిడ్ ది సన్‌తో మాట్లాడుతూ సంచలన ఆరోపణలు చేశారు. "హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలనడంతో ఎంతో ఒత్తిడికి గురయ్యా. తెలంగాణపై గౌరవం పెరిగింది. అక్కడి అతిథ్యం బాగుంది. కానీ, మేం పోటీలకు వచ్చామో, దేనికొచ్చామో అర్థం కాలేదు.. ఇవేం పోటీలు?" అని ఆమె అన్నట్లు సదరు టాబ్లాయిడ్ కథనం ఇచ్చింది. అయితే, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్, సీఈఓ జూలియా మోర్లీ ఈ ఆరోపణలను ఖండించారు. తన తల్లి అనారోగ్యం కారణంగా కుటుంబ అత్యవసర పరిస్థితి ఏర్పడిందని, అందుకే ఆమె పోటీ నుండి వైదొలగాలని అభ్యర్థించారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీలు.. గౌరవం, బ్యూటీ విత్ ఏ పర్పస్ విలువలకు కట్టుబడి ఉంది అని స్పష్టం చేశారు. అయితే ఈ వ్యవహారంపై తెలంగాణాలో రాజకీయ దుమారం రేగింది. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించాయి. దీంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

# బీఆర్ఎస్ మూడు ముక్కలు?




**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మౌనం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారి తీస్తోంది. ఆయన నిర్ణయాల్లోని ఊగిసలాట, స్పష్టత లేకపోవడం వల్ల పార్టీ శ్రేణులు మూడు గ్రూపులుగా విడిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్ రావు, కూతురు కవిత – ఈ ముగ్గురికీ పార్టీలో సొంత బలగాలున్నాయి. నిజానికి, ఈ మూడు శక్తులు కలిసికట్టుగా ఉంటేనే బీఆర్ఎస్ బలంగా ఉంటుంది. కానీ, ప్రస్తుత పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వాన్ని సమర్థంగా ఎదుర్కొని పార్టీని పటిష్టపరచాల్సిన సమయంలో, అంతర్గత గ్రూపు రాజకీయాలతో బీఆర్ఎస్ బలహీనపడుతోందిఇటీవలే కవిత రాసిన ఒక లేఖ బహిర్గతం కావడంతో పార్టీలోని విభేదాలు రచ్చకెక్కాయి. బీఆర్ఎస్ లో ఏదో జరుగుతోందనే వార్తలు, కథనాలు మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. పార్టీలో ఈ విభేదాలను నిలువరించడం పార్టీ పెద్దగా కేసీఆర్ కే సాధ్యం. ఆయన చొరవ తీసుకుంటేనే ఈ పరిస్థితికి ముగింపు పడుతుంది. లేదంటే, ఈ అంతర్గత కలహాలు పార్టీని పూర్తిగా ముంచే ప్రమాదం ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయం తర్వాత పార్టీ గాడి తప్పినట్లు, అంతర్గత లుకలుకలు బయటపడినట్లు స్పష్టంగా అర్థమవుతోంది. కేసీఆర్ కుటుంబ సభ్యుల మధ్యనే ఆధిపత్య పోరు నడుస్తుండడంతో పార్టీలోని కీలక నేతలతో సహా కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. కవిత రాసిన లేఖ ఈ గ్రూపు తగాదాలకు కొత్త మలుపునిచ్చింది. కవిత అమెరికా పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో నాటకీయంగా ఈ లేఖ లీక్ కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ లీకు వెనుక ఎవరున్నారనేది పక్కన పెడితే, అసలు కవిత పార్టీకి సంబంధించిన అంశాలపై లేఖ రాయాల్సినంత తీవ్రమైన పరిస్థితులు బీఆర్ఎస్ లో ఏర్పడ్డాయనేదే ఇక్కడ కీలకం. ఈ లేఖ తానే రాశానని కవిత స్వయంగా అంగీకరించడం పార్టీలో విభేదాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలియజేస్తోంది.పార్టీ బలోపేతం కోసమే తాను ఈ లేఖ రాశానని కవిత చెప్పినప్పటికీ, దీనికి మీడియాలో, సోషల్ మీడియాలో లభించినంత విస్తృతమైన చర్చ క్షేత్రస్థాయిలో జరగలేదు. ప్రజలు కూడా ఇదంతా ఒక కుటుంబ డ్రామాగానే ఉందని, కేసీఆర్ జోక్యం చేసుకుంటే అంతా సమిసిపోతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో కూడా కవితకు ఆశించిన మద్దతు లభించలేదు. ఈ లేఖ వెనుక అదృశ్య శక్తులు ఉన్నాయనే అభిప్రాయం బీఆర్ఎస్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.ఎయిర్‌పోర్ట్‌లో కవిత విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని చెప్పడంపై పార్టీ కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో 'కవిత సీఎం సీఎం' అంటూ ఆమె అనుచరులు చేసిన నినాదాలను కవిత వారించి ఉంటే, ఆమె కేసీఆర్‌ను ధిక్కరించలేదనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో కలిగి, ఆమెకు కొంత మద్దతు లభించేది.బీఆర్ఎస్ లో కేటీఆర్, కవిత, హరీశ్ మధ్య ఆధిపత్య పోరుపై భిన్నమైన అభిప్రాయాలున్నాయి. కేటీఆర్ ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండడంతో పార్టీలో ఆయనది ప్రత్యేక స్థానం. ఇదే సమయంలో పార్టీలో హరీశ్ రావుకు కూడా కీలక ప్రాధాన్యతే ఉంది. ఉద్యమ సమయం నుంచి పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న హరీశ్ రావుపై ఎవరూ ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉంటే బాగుంటుందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో ఉంది. పార్టీలో కుటుంబ సభ్యుల మధ్యే పోరు నడుస్తుండడంతో కేసీఆర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారని పార్టీ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.హరీశ్ బలమేంటో, తనయుడి బలహీనత ఏంటో బాగా తెలిసిన కేసీఆర్ కొడుకు కేటీఆర్ ను ఒక మెట్టు ఎక్కించడానికి, మేనల్లుడు హరీశ్ ను ఒక మెట్టు దించే ప్రయత్నాలు గతంలో అనేకసార్లు చేశారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ విజయం సాధించిన తర్వాత హరీశ్ కి మంత్రి పదవి ఇవ్వకుండా దూరం పెట్టారు. దీంతో ఆయన సిద్దిపేటకే పరిమితమయ్యారు. ఆ తర్వాత ఏకపక్షంగా కేటీఆర్ కి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కట్టబెట్టారు.అప్పుడు కూడా కేటీఆర్ నాయకత్వంలో పని చేయడానికి తాను సిద్ధమని హరీశ్ తన విధేయతను ప్రకటించారు. అనంతరం ఇంటా బయట తీవ్ర ఒత్తిడి రావడంతో హరీశ్ కి మంత్రి పదవి ఇచ్చినా... అంతకు ముందు నీటిపారుదల మంత్రిగా మంచి పేరు తెచ్చుకున్న హరీశ్ కు ఆ శాఖ కాకుండా ఆరోగ్య శాఖ బాధ్యతలు ఇచ్చారు. పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరున్న హరీశ్ కు జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో, ఇతర ఉప ఎన్నికల్లో ప్రాధాన్యత తగ్గించడంతో అప్పుడు బీఆర్ఎస్ బలహీనపడగా, బీజేపీ బలపడింది.కవిత ఎదురు తిరగడానికి అనేక కారణాలున్నాయి. తనను లిక్కర్ కేసులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అరెస్టు చేస్తే కేసీఆర్ ఆ పార్టీపై వెనకడుగు వేస్తున్నారనే అభిప్రాయం కవితలో ఏర్పడింది. రజతోత్సవ సభలో కేసీఆర్ బీజేపీపై తేలికపాటి విమర్శలు చేయడం వల్ల పార్టీపై ప్రజల్లో అనుమానాలు పెరిగాయని ఆమె తండ్రికి రాసిన లేఖలో చెప్పడానికి ఇదే ప్రధాన కారణం. రాజకీయంగా బీజేపీ కోసం తనను బలిపశువు చేశారనే ఆగ్రహం ఆమెలో ఉంది. తనను అరెస్టు చేస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన పార్టీ తాను జైలు పాలైనా పట్టించుకోలేదనే బాధా కవితలో ఉంది.లిక్కర్ స్కాంలో జైలు నుంచి వచ్చిన తర్వాత కవిత ఇంటికే పరిమితం అవుతారని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తే ఆమె సామాజిక తెలంగాణ నినాదంతో ప్రజల్లోకి వచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహం, రాష్ట్ర గేయంపై ఆమె తెలంగాణ జాగృతి తరఫున పలు నిరసనలు చేపట్టినా పార్టీ నుండి ఆమెకు మద్దతు లభించలేదు. దీనికి కేసీఆర్, కేటీఆర్ కారణమని భావన ఆమెలో ఏర్పడింది.పార్టీలో ఇంత గందరగోళానికి ప్రధాన కారణం బీఆర్ఎస్ లో కేసీఆర్ తర్వాత ఎవరు అనే అనవసర ప్రశ్న రావడమే. పార్టీ రజతోత్సవ సభను కూడా అంతా తానై నడిపించిన కేసీఆర్ పై ఇలాంటి సందేహాలు రావడం పార్టీకి కీడు చేస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకైనా పార్టీలో ఇలాంటి ప్రశ్నలు మళ్లీ తలెత్తకుండా కేసీఆర్ మౌనం వీడి కచ్చితమైన సందేశాన్ని పార్టీకి ఇస్తే బీఆర్ఎస్ కు అదే శ్రీరామరక్ష.

## బీఆర్ఎస్ నిఘా నీడలో కవిత పర్యటన

-మొదటిపేజీ తరువాయి

హాజరుకాకుండా ఆమెకు పెద్ద షాకిచ్చారు. కవిత టీజీబీకే అధ్యక్ష హోదాలో ఉన్న సమయంలో ఆమె వెంట తిరిగిన వందలాది మంది కార్మిక నేతలు, బీఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా కవిత పర్యటనవైపు కన్నెత్తి చూడని పరిస్థితి. మర్యాదపూర్వంగానూ నేతలు మొహం చూపలేదు. కేవలం దాసరి ఉష మాత్రమే కాసేపు వచ్చి వెళ్లినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కవిత పర్యటనకు దూరంగా ఉన్నారు. కేవలం జాగృతి కార్యకర్తలతో కలిసి మాత్రమే జిల్లాలో ఎమ్మెల్సీ పర్యటించారు. దీన్ని బట్టి బీఆర్ఎస్ నుంచి కవిత బయటకు వెళితే ఆమె వెంట ఎవరూ వెళ్లరన్న సంకేతం వెలువడినట్లైంది. అంతేకాకుండా మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పార్టీలో పరిణామాలు, తనకు జరిగిన అవమానాల గురించి చెప్పుకొచ్చారు కవిత. గత పదేళ్లుగా క్షోభను అనుభవిస్తున్నానని తెలిపారు. ఆ తరువాత మీడియా ముందుకు వచ్చిన సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రస్తావన లేకుండానే ముగించేశారు. మీడియాతో ఆచితూచి మాట్లాడారు ఎమ్మెల్సీ. కేవలం ఆపరేషన్ కగార్ గురించి మీడియాతో మాట్లాడుతూ... ఈ ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌ను తప్పు బట్టడంతో పాటు నంబాల కేశవరావు వంటి మావోయిస్టు నేతల మృతదేహాలను ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అలాగే సరస్వతీ పుష్కరాల్లో స్థానిక ఎంపీ వంశీని అవమానించారని... దీంతో కాంగ్రెస్ పార్టీలో దళిత వ్యతిరేకత బయట పడిందన్నారు. తనను కూడా పుష్కరాలకు ఆహ్వానించలేదని.. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. దళితుడు కాబట్టే డిప్యూటీ సీఎంను యాదాద్రిలో కింద కూర్చొబెట్టారని పేర్కొన్నారు. కేవలం రెండు నిమిషాల్లోనే ఎమ్మెల్సీ కవిత తన మీడియా సమావేశాన్ని ముగించేశారు.

## ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక



**హైదరాబాద్:** ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటి వరకు 2.10లక్షల మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యాయని, సుమారు వంద ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. "లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ప్రతిపక్ష ఎమ్మెల్యేల ను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం. మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి. కేటీఆర్ జాబితా ఇవ్వలేదు.. అధికారులనే ఎంపిక చేయమన్నారు. ఐటీడీఏ పరిధిలో చెంచులకు 9,200 ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తాం"అని మంత్రి తెలిపారు.

## ట్రంప్‌కు భయపడే యుద్ధం ఆపేశారా?

-మొదటిపేజీ తరువాయి




బహిర్గతం చేయాలన్నారు మహేష్ గౌడ్. ఎంపీ ఈటెల రాజేందర్ బీజేపీలో ఉంటూ బీఆర్ఎస్ కోసం పని చేస్తున్నారని ఆరోపించారు.కాళేశ్వరం కమిషన్ నోటీసుల తర్వాత హరీష్ రావు, ఈటెల సమావేశమయ్యారని, ఈ భేటీలో ఈ భేటీ లో కేసీఆర్ తో ఈటెల ఫోన్ లో మాట్లాడారంటూ మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

**ట్రంప్‌కు భయపడే యుద్ధం ఆపేశారా?**

ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ పై యుద్ధానికి దిగిన భారత్.. మధ్యలో యుద్ధాన్ని ఆపడానికి కారణమేంటని ప్రశ్నించారు మహేష్ గౌడ్. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు భయపడే యుద్ధాన్ని మధ్యలో ఆపేశారా? అంటూ నిలదీశారు.'యుద్ధంను మధ్య లో ఎందుకు ఆపారు.ట్రంప్ జోక్యం పై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు.పాకిస్థాన్–భారత్ యుద్ధంలో దేశం సాదించింది ఏంటి?, పోగుట్టుకుంది ఏంటో దేశ ప్రజలకు ఎందుకు చెప్పడం లేదు. యుద్ధం అంటే ఇంధిరా గాంధీ గుర్తుకు వస్తారు. కొన్ని వందల సర్జికల్ స్ట్రైక్స్ ఇంధిరా గాంధీ హాయాంలో జరిగాయి... కానీ ఎప్పుడూ రాజకీయం చేయలేదు' అని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## ఉద్యోగులు అలసత్వం లేకుండా పనిచేయాలి



**సూర్యాపేట:** ఉద్యోగులు అలసత్వం లేకుండా పనిచేయాలని.. పాలనలో గాడితప్పితే సహించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో అధికంగా వరి ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని ప్రకటించారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని స్పష్టంచేశారు. ఇవాళ(శుక్రవారం) సూర్యాపేటలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. రేషన్‌లో బియ్యంతో సహా నిత్యావసరాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఐదేళ్లలో ఉమ్మడినల్గొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదం దురదృష్టకరమని...అత్యాధునిక టెక్నాలజీతో త్వరలో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. డెన్మార్క్ లేటెస్ట్ పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పనులు మొదలు పెడతామని అన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఉదయ సముద్రం పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆపేశారని మండిపడ్డారు. దేవాదుల ఫేస్2 ద్వారా తుంగతుర్తికి గోదావరి జలాలు అందిస్తామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే కాళేశ్వరం మేడిగడ్డ కూలిందని చెప్పుకొచ్చారు. ఈ ఏడాది కాళేశ్వరం నీళు లేకుండానే ఎక్కువ వరి పంట పండించామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

సమస్యలు ఉన్నా.. సంక్షేమ పథకాలు కొనసాగుతాయి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఆర్థిక సమస్యలు ఉన్నా అన్ని రంగాల్లో సంక్షేమం కొనసాగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు (%వీఅఅఆర్‌వతీ ఎ్తబఎమ్రీఖ చీుస్త్రవంఋతీు ఞశీ%) తెలిపారు. కరువు జిల్లా నుంచి దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎదిగిందని ఉద్ఘాటించారు. ఎన్ని సమస్యలు ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇళ్లు లేని ప్రతి నిరుపేదకి లబ్ధి జరుగుతుందని.. తొందరపడవద్దని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు పూర్తి స్థాయిలో కృష్ణా , గోదావరి నీటిని వినియోగిస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాకి లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పాం సాగుకు అనుకూలంగా ఉందని వెల్లడించారు. ఆయిల్ పాం సాగుకు అనుకూలంగా ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

శనివారం 31 మే 2025
http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# ప్రతి ఒక్కరిని ఒప్పించే పని చేస్తాం

## రోడ్డు బాధితులకు తగిన న్యాయం చేస్తాం

### ఎమ్మెల్యే మేఘారెడ్డి

**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా :**వనపర్తి పట్టణ భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణకు సహకరించాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి కోరారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వ్యాపార సంస్థల యజమానులతో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి నిర్వహించిన సమావేశానికి శాసన సభ్యులు హాజరయ్యారు.

**ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ**

రోడ్డు విస్తరణలో వ్యాపార సముదాయాలు, ఇల్లు కోల్పోయే ప్రతి ఒక్కరికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా అందరిని ఒప్పించే పని చేస్తామని పేర్కొన్నారు వనపర్తి పట్టణం నుంచి పెబ్బేరు రహదారి, పానగల్ రహదారి విస్తరణకు సంబంధించి వ్యాపారస్తులను ఇళ్ల యజమానులను ఇబ్బంది పెట్టి రోడ్డు విస్తరణ చేపట్టదలుచుకోలేదని, రోడ్డు విస్తరణను యజమానులను ఒప్పించి తగిన నష్ట పరిహారం ఇచ్చి విస్తరణ మాత్రం తప్పకుండా జరుగుతుందన్నారూ పానగల్ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించడం లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం వంటి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి వనపర్తి – పెబ్బేరు రోడ్డు విస్తరణ అనేది భావి తరాలకు, వనపర్తి గౌరవాన్ని కాపాడటానికి చాలా ముఖ్యమని అందువల్ల వ్యాపారస్తులు రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు.వనపర్తికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఎక్కడ లేనివిధంగా సైఫాన్ డ్యామ్, చారిత్రాత్మక పాలిటెక్నిక్ కళాశాల ఇక్కడే ఉన్నాయన్నారు.రోడ్డు ఎన్ని ఫీట్లలో ఉండాలి అనేది ఇప్పటికే టౌన్ ప్లానింగ్ ద్వారా రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా ఒకటి రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ తో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.రోడ్డు ఒకే ప్లాట్ ఫాం పద్ధతిలో వంకరలు లేకుండా అలన్మెంట్ ఉంటుందన్నారు. వనపర్తి పట్టణానికి 2000 సంవత్సరంలోనే ప్లాన్ తయారు చేసి 100 ఫీట్ల రోడ్డు ప్రతిపాదించడం జరిగిందన్నారు. రోడ్డు విస్తరణ ప్రజలకు చాలా అవసరమని, విస్తరణ వల్ల ఎక్కువ లాభం రోడ్డు పక్కన ఉన్న వ్యాపారస్తులకు కలుగుతుందన్నారు.కొంత స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ ఇవ్వడం, పూర్తిగా స్థలం కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు.రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వారికి ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం టి.డి.ఆర్ తీసుకోవడం చాలా లాభదాయకమని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు.భవిష్యత్తులో డెవలపర్స్ కు అమ్ముకొని నాలుగింతల లాభం పొందవచ్చు అన్నారు.రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులు వారి వాదనలు, అభ్యర్థనలు తెలిపారు.ముందుగా రోడ్డు మధ్యభాగం ఎక్కడి నుంచి కొలతలు చేస్తారో నిర్ణయించాలని అదేవిధంగా రోడ్డు విస్తరణ వంద ఫీట్లు కాకుండా 70 నుంచి 80 ఫీట్ల కు కుదించాలని కోరారు. వ్యాపారస్తుల తరపున అడ్వకేట్ నిరంజన్ పాషా తమ వాదనలు వినిపించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో జూన్ 1 నుండి వన మహోత్సవం




**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 30** సింగరేణి వ్యాప్తంగా.. 675 హెక్టార్లలో నాటనున్న 40 లక్షల మొక్కలు "నీటి బిందువు – జలసింధువు"లో ఇప్పటికే పూర్తయిన 48 నూతన చెరువుల నిర్మాణం..25కి పైగా చెరువుల్లో పూడిక తీత మరో వారంలో మిగిలిన చెరువులు పూర్తిచేయాలి సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు..సింగరేణి భవన్,మే 30,2025 వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జూన్ 1వ తేదీ నుంచి,సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున వన మహోత్సవ కార్యక్రమాలను చేపట్టాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు.ఈ ఏడాది 675 హెక్టార్లలో 40 లక్షల మొక్కలను నాటి సంరక్షించాలని ఆయన స్పష్టం చేశారు సింగరేణి ఆధ్వర్యంలో.. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి బిందువు – జల సింధువు కార్యక్రమం ప్రగతి, అలాగే వన మహోత్సవం కోసం ఏర్పాట్లపై ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీ.ఎం లు, అటవీ,పర్యావరణ శాఖలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా.. ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఏరియాల వారీగా వన మహోత్సవ లక్ష్యాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహోత్స వాన్ని ప్రతి ఏరియాలో ఉత్సాహంగా నిర్వహించాలని, కార్మికులు,స్థానికులు పాల్గొనేలా చూడాలని సూచించారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపుదలకు సంస్థ చేపట్టిన నీటి బిందువు–జలసింధువు కార్యక్రమం పై కూడా ఆయన సమీక్షించారు. సింగరేణి ప్రాంతంలో మొత్తం 62 మినీ చెరువులను తవ్వాలని నిర్ణయించగా వీటిలో ఇప్పటికే 48 చెరువుల నిర్మాణం పూర్తవడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు.ఇంకా మిగిలిన మినీ చెరువుల నిర్మాణం వారం లోగా పూర్తి చేయాలని కోరారు.ఇప్పటికే ఆయా ఏరియాల్లో ఉన్న చెరువుల్లో 43 చెరువుల్లో పూడికతీత పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా..ఇందులో 25 చెరువుల్లో పనులు పూర్తయినట్లు ఏరియా అధికారులు వివరించారు. వీటిని స్థానిక ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.వీటిని పూర్తి చేయడం ద్వారా సింగరేణి ఆధ్వర్యంలో 105 నూతన చెరువుల నిర్మాణం,పూడికతీత చేసినట్లు అవుతుందని,ఇది అతి పెద్ద సామాజిక ప్రయోజన కార్యక్రమంగా నిలిచిపోతుందన్నారు. వర్షాకాలంలో కొత్తగా ఏర్పాటు,చేసిన చెరువుల్లో నీరు చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలని,నీటి నిలువ గరిష్టంగా ఉండేలా చూడాలని సూచించారు.పనుల్లో నాణ్యత ఉండాలని, చెరువు కట్టలు పటిష్టంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో 105 చెరువులను స్వయంగా పరిశీలిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ పిపి మరియు పా కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్. డి.ఎం.సుభాని, సింగరేణి అటవీశాఖ సలహాదారులు మోహన్ పరిగేన్,జీఎం సీపీపీ ఎ.మనోహర్, జీఎం(ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్రీ) సైదులు ఇంకా వివిధ విభాగాల అధికారులు, ఏరియాల నుంచి జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# కుటుంబ కథా చిత్రమ్...




**హైదరాబాద్ :** నిజమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావాల్సిన కష్టం కాదు ఇది. ఒకవైపు కుమారుడు. మరొకరు కుమార్తె. ఇద్దరూ రక్తం పంచుకుపుట్టిన వారే. పేగు తెంచుకున్న వారే పీకలు కోసేందుకు సిద్ధమవ్వడం అదీ తన కళ్ల ముందే జరుగుతుండటం ఏ తండ్రికీ రాకూడని కష్టం. ఆస్తిపాస్తులంటే...అటో ఇటో పంచి ఇవ్వవచ్చు. కానీ పార్టీని పంచి పెట్టడమంటే ఆచరణలో సాధ్యం కాదు. ఇందులో తూనికలు.. కొలతలు... బరువులకు తావుండదు. ఒకే లెక్క. ప్రాంతీయ పార్టీలో ఒకరి నాయకత్వమే ఉంటుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. నెంబర్ వన్, నెంబర్ 2 అనేది ఉంటే అది పార్టీ పతనానికి దారి తీస్తుంది. అందుకే నెంబర్ 2 ప్రాంతీయ పార్టీల్లో ఉండనే ఉండవు. అందుకే ఇప్పుడు కేసీఆర్ కు పెద్ద కష్టమే వచ్చిపడింది. ఏ తండ్రికీ రాని రాజకీయ నష్టం సొంత కుటుంబ సభ్యుల నుంచి వచ్చింది. బయట వ్యక్తులనయితే కేసీఆర్ అస్సలు లెక్క చేయరు. వెనువెంటనే పార్టీ నుంచి బయటకు పంపేవారు. కానీ ఇప్పుడు తన కుమార్తె కల్వకుంట్ల కవితను బయటకు పంపలేని పరిస్థితి. అలాగని కేటీఆర్ కు కాదని కవిత కు ప్రాధాన్యత ఇవ్వలేని స్థితి. గత కొంతకాలంగా కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పార్టీలో యాక్టివ్ గా ఉన్నారు. క్యాడర్ నుంచి నేతలు కేటీఆర్ కు దగ్గరయ్యారు. తన రాజకీయ వారసత్వం కేటీఆర్ కు ఇవ్వాలని భావించి అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్ కేటీఆర్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేశారు. అప్పుడే అందరికీ వారసత్వం విషయంలో కేసీఆర్ క్లారిటీ ఇచ్చారు. బహుశ కవితకు కూడా అప్పుడే అర్థమయి ఉండాలి. కానీ ఇన్నేళ్లు ఆగి ఇప్పుడు రివర్స్ అయ్యారంటే కేవలం రాజకీయమొక్కటే కాదనే వారు కూడా ఉన్నారు.అడ్డంగా దొరికారు ముందే తెలిసినా కేసీఆర్. బీజేపీతో బీఆర్ఎస్ ను విలీనం చేయాలన్న ప్రతిపాదనను తాను వ్యతిరేకించినందునే తనపై పెయిడ్ ఆర్టిస్టుల చేత కొందరు అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారంటూ కవిత ఫైర్ అయ్యారు. ఇంతకీ కవిత ఏం ఆశిస్తున్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ అధినేత. ఆయనతో నేరుగా కలసి చెప్పుకునే అవకాశం ఉంది. ఒకవేళ చెప్పినా కేసీఆర్ కవిత ప్రతిపాదన లకు అంగీకరించకపోయి ఉండాలి. అందుకే కవిత బహిరంగంగానే తన సోదరుడు కేటీఆర్ పై నేరుగా బాణాలు గురిపెట్టారని అనుకోవాలి. కేసీఆర్ కు కూడా ఇది ముందే తెలిసి ఉంటుంది. కవిత తాను స్పష్టంగా లేఖల ద్వారా తెలియజేసినప్పుడే కేసీఆర్ కు అర్థమయి దానిని మొదట్లోనే తుంచి వేసే ప్రయత్నం చేయాల్సింది. కానీ కల్వకుంట్ల కవిత నుంచి ఇలాంటి రియాక్షన్ రాదని గులాబీ బాస్ ఊహించి ఉండవచ్చు. . అయితే బీఆర్ఎస్ లో అన్నా చెల్లెళ్ల వివాదం కారు పార్టీ క్యాడర్ లో అయోమయం నెలకొంటుంది. సహజంగా కేటీఆర్ వైపు కేసీఆర్ మొగ్గు చూపే అవకాశాలున్నాయి. కేటీఆర్ ను కాదని కవిత వైపు కేసీఆర్ చూడకపోవచ్చని కూడా అంటున్నారు. మేనల్లుడు హరీశ్ రావు నుంచి ఈ ప్రమాదం ఎప్పుడైనా వస్తుందని భావించిన కేసీఆర్ కు కుమార్తె నుంచి రావడం మింగుడుపడని విషయమే. ఇద్దరినీ కలిసి కూర్చోబెట్టి కేసీఆర్ రాజీ ప్రయత్నం చేసినా అది అతుక్కోలేనంత దూరం వెళ్లిపోయినట్లే కనిపి స్తుంది. అందుకే ఇప్పుడు కేసీఆర్ కు వచ్చిన కష్టం మామూ లుది కాదు. వదిలేసేది కాదు. కవితను ఇలానే వదిలేస్తే ఆమె చేసే వ్యాఖ్యలు పార్టీని మరింత డ్యామేజ్ చేస్తాయి. అందుకే కేసీఆర్ ఏం చేయనున్నారన్నది ఇప్పుడు గులాబీ పార్టీలో జరుగుతున్న చర్చ. మరి ఏం జరుగుతుందన్నది చూడాలంటే కొంత సమయం వెయిట్ చేయక తప్పదు.

## ఇప్పటి వరకు వనపర్తి జిల్లాలో వరి కొనుగోలు 2,37,500 మెట్రిక్ టన్నులు

కలెక్టర్ ఆదర్శ సురభి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** యాసంగిలో ఇప్పటి వరకు 2,37,500 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి తెలిపారు. శుక్రవార 6744 మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసి ఆయా మిల్లులు, గోదాములకు తరలించడం జరిగిందన్నారు.వడ్లు తరలించడానికి శుక్రవారం 170 లారీల్లో ధాన్యం తరలించగ ఇప్పటి వరకు 160 లారీల వడ్లు మిల్లులో దించుకోవడం జరిగిందనీ పేర్కొన్నారు.ఇప్పటి వరకు 456 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందనీ తెలిపారు.ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం ద్వారా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు కలెక్టర్ వివరించారు.

## పౌర హక్కుల దినోత్సవం...



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** శుక్రవారం పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం జూల పల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల్ ఎమ్మార్వో వాసంతి, కమాన్పూర్ మండల ఇన్చార్జ్ ఎంపీ డీవో వంశీకృష్ణ పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్ కరోబార్ భూమయ్యా రహీం, గ్రామ ప్రజలు మహిళలు యువకులుఅందరు పాల్గొని అంటరానితనాన్ని నిర్మూలించాలని అందరికీ వి ద్య అవసరమని సమాజంలో అన్ని కులాలు సమానమని ఈ కార్యక్రమంలో చెప్పడం జరిగింది

## శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎస్ఎస్ అన్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రీధర్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవాల లోగో ఆవిష్కరణ

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్.




**అగ్నిధారన్యూస్, మందమర్రి మండలం మే 30** సింగరేణి హై స్కూల్ మందమర్రి పాఠశాల 2025 జూన్ నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో.. స్వర్ణోత్సవాలను జరుపుకోనున్న నేపథ్యంలో పాఠశాల స్వర్ణోత్సవాల లోగోను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, సింగరేణి హై స్కూల్ లో లోగోను వారి చేతులు మీదుగా ఆవిష్కరించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..1975 వ సంవత్సరం జూన్ నెలలో ప్రారంభమైన సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల మందమర్రి,ఈ సంవత్సరం 2025 జూన్ నాటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని,ఈ పాఠశాలలో ఇప్పటివరకు సుమారు 40 వేలకు పైగా, విద్యార్థులు విద్యను అభ్యసించి దేశ విదేశాలలో అనేక హోదాల్లో స్థిరపడ్డారు అని,సింగరేణి సంస్థలో అనేకమంది విద్యార్థులు ఉన్నతాధికారులుగా సేవలందిస్తున్నారని.ఈ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు,పది ఎకరాల స్థలంలో విశాలమైన ఆట స్థలము,చక్కటి త్రాగునీరు సౌకర్యము,ఉచిత మధ్యాహ్న భోజనం ప్రభుత్వం,వారిచే అందిస్తున్న,ఉచిత పుస్తకాలు,దుస్తులు అనేక వసతులతో కూడిన సైన్స్ ల్యాబ్,డిజిటల్ ల్యాబ్,లైబ్రరీ,చక్కటి వసతులతో కూడిన టాయిలెట్స్ ఈ పాఠశాల ప్రత్యేకతలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో.. వారితోపాటు సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి.శ్రీనివాస్, సింగరేణి హై స్కూల్ కరస్పాండెంట్ శ్యాంసుందర్,సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, అధ్యాపకులు,పూర్వ విద్యార్థులు,పాల్గొన్నారు.

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామంలో గర్భిణీ స్త్రీలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి మాజీ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో బండోనిపల్లి గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ అంజయ్య,జైపాలు రెడ్డి, కృష్ణారెడ్డి, అశోకరెడ్డి, భూపాల్ రెడ్డి, నిరంజన్ గౌడ్ దేవయ్య, అంజయ్య, అంజయ్య గౌడ్, నర్సిరెడ్డి, కృష్ణయ్య ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, రాజమోని మంగమ్మ, అంబటి మౌనిక, ముట్పూరి మానస లకు పట్టాలను అందజేసి అనంతరం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే నర్సిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామంలోని ఇందిరా మహిళలకు భూమి పూజ చేయడం జరిగిందని, ఇల్లు లేని వారికి మరిన్ని ఇండ్లు ఎమ్మెల్యే సహకారంతో తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆశిష్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు. అంబటి బిక్షపతి,మరియు గ్రామస్తులు. పాల్గొనడం. జరిగింది.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని పెద్దాపూర్ ఉబ్బల గట్టు తండా గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచి బుజ్జి సాజ్న. నాయక్ ,ఆశ వర్కర్ గర్భిణీ స్త్రీలు గ్రామ పెద్దలు మహిళలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామంలోని ఇల్లు లేని ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని. కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు .పాల్గొన్న ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ లక్పతి నాయక్ ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ మాజీ ఉప సర్పంచ్ అజీజ్ ఇంద్రమ్మ కమిటీ సభ్యులు బి. నర్సింలు, పులిజాల విష్ణు, తిరుమణి కృష్ణవేణి కృష్ణయ్య గౌడ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఏం .శరత్, నాయకులు వి. వెంకటయ్య, బి రవి, మాజీ వార్డ్ సభ్యులు వద్దే పుష్పమ్మ, తదితరులు పాల్గొన్నారు

## బాబోయ్.... సెల్ టవర్ మాకొద్దు



**అగ్నిదార.. న్యూస్ ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామం లో సెల్ టవర్ జనవాసాల మధ్యలో కొత్తగా నిర్మాణం చేప్పట్టారు ఈ టవర్ రేడియేషన్ వలన ప్రజల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఈ టవర్ నిర్మాణం ఆపివేయాలని చుట్టప్రక్కల వున్నా ప్రజలు గ్రామ పంచాయతీ వద్ద ఆందోళన చేప్పట్టారు జనాలు వద్దు అన్నా మీరు ఏందుకు నిర్మాణం చేస్తున్నారు అని టవర్ సంబందించిన అధికారులను ప్రశ్నించారు మాకు ఎట్టి పరిస్థితి లోనైనా కొత్తగా నిర్మాణం చేపట్టిన నిర్మాణం ఆపివేయాలని లేని పక్షం లో జిల్లా కలెక్టర్ గారిని కలిసి మరల ధర్నాకు దిగుతామని ప్రజలు దానికి సంబందించిన అధికారులకు తెలిపారు

## ఖనిలో ఘనంగా మంత్రి శ్రీధర బాబు జన్మదిన వేడుకలు



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రధాన చౌరస్తాలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో సుమారు 400 మందికి పైగా నిరుపేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతల రాజేష్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు మంత్రి శ్రీధర్ బాబు పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతిన్నారని,రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రానికి, పార్టీకి ప్రజలకు మంత్రి చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు ఎస్సి ఎస్టీ,బీసీ మహిళా మైనారిటీ ఎన్.ఎస్.యు.ఐ,యువజన కాంగ్రెస్,సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ అధికారి అలుగు వర్షినిని సస్పెండ్ చేయాలి

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురుకుల పాఠశాల కార్యదర్శి, ఐఏఎస్ అధికారి అలుగు వర్షినిని ఉద్యోగం నుండి, తక్షణమే సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం, దళిత వర్గాల్లోని పేద బీద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలల ను నిర్వీర్యం చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు చదువులు దూరం చేసే విధంగా విద్యార్థులకు చదువుకోకుండా కుట్రపూరితంగా అలుగు వర్షిని వ్యవహరిస్తున్నారని ఆరోపించారు, గురుకుల పాఠశాలలో విద్యనార్థించేందుకు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన బీద పేద విద్యార్థుల చేత మరుగుదొడ్లు కడిగించడం, అంతేకాకుండా విద్యార్థినీ విద్యార్థుల చేత టాయిలెట్స్ కడిగిస్తే తప్పేంటి అంటూ సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తున్న అలుగు వర్షిని చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని గురుకుల పాఠశాల కార్యదర్శిగా పనికిరారని అన్నారు, పిల్లల చేత మరుగుదొడ్డి కడిగిస్తున్నారు ఇతరత్రా పనులు చేయిస్తున్నారని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు అడిగితే వారికి నోటీసులు ఇస్తామంటూ బెదిరించడం సరి అయింది కాదన్నారు అలుగు వర్షిని లాంటి అధికారి గురుకుల పాఠశాలలకు కార్యదర్శిగా ఉంటే విద్యార్థినీ విద్యార్థులకు చదువు రాకపోగా మరుగు దొడ్లు కడగడానికే పరిమితం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రైవేటు పాఠశాలలో ఫీజులు కట్టలేక తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా చూసుకోవాలన్న ఆశతో ఆయ ప్రయాసల కోర్చి గురుకుల పాఠశాలలో చేర్పిస్తే అలుగు వర్షిని లాంటి అధికారి, విద్యార్థినీ విద్యార్థులను మరుగు దొడ్లు కలిగిస్తూ అమానుషంగా ప్రవర్తిస్తున్నారని తక్షణమే సస్పెండ్ చేయాలని లేదా గురుకుల పాఠశాల నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు, గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రుల పట్ల అలుగు వర్షిని వ్యవహరిస్తున్న తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్తామని ఆయన తెలిపారు.

## కష్టజీవుల కలం యోధుడు కామ్రేడ్ మునీర్

ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** కష్టజీవుల కలం యోధుడు కామ్రేడ్ మునీర్ అని ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యు రామగుండం రీజియన్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన కామ్రేడ్ మునీర్ సంతాప సభ ఆయన పాల్గొని కామ్రేడ్ మునీర్ చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ..కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు సీనియర్ జర్నలిస్టు కాలమిస్ట్, మానవ హక్కుల కార్యకర్త ప్రత్యేక తెలంగాణ పోరాట యోధుడు ఎం డి మునీర్ 1959 డిసెంబర్ 14 నాడు జన్మించారని పోరాటాల పురిటిగడ్డ మందమర్రిలో జన్మించిన ఆయన చిన్ననాటి నుండి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నారని విద్యార్థి దశలోనే ఆయన విద్యార్థి సమస్యలపై ఉద్యమించారన్నారు. ఆ క్రమంలోనే కమ్యూనిస్టు పార్టీ పోరాట ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఎండి మునీర్ 1979లో సింగరేణి ప్రాంతంలో జరిగిన పోలీస్ కాల్పుల ఘటనలో కార్మికుల వైపు నిలబడ్డారని 1980 లో మందమర్రి లో జరిగిన భూస్వామి హత్య కేసులో జైలుకు వెళ్లిన ఆయన అనేక సవాళ్లను అధిగమించి 1985లో జైలు నుండి విడుదలయ్యారు అనంతరం ఆయన విలేకరిగా ప్రాతికేయా ప్రస్తానాన్ని ఆరంభించారు. అనేక పత్రికలలో జర్నలిస్ట్ గాను తన ప్రస్థానాన్ని కొనసాగించారు. ఎండి మునీర్ సింగరేణి కార్మికుడిగా క్లర్క్ ఉద్యోగంలో చేరాడు కోల్బెల్టు ఏరియా లోని మందమర్రి, బెల్లంపల్లి, గోదావరిఖని ప్రాంతాలలోని బొగ్గు గని కార్మికులను బానిసలుగా చూసే అధికారులపై ఆయన తిరగబడ్డారు కార్మికులలో పోరాట చైతన్యాన్ని రగిలించాడు సింగరేణిలో ఉద్యోగాన్ని 8 సంవత్సరాల ముందుగానే వదిలేసి కార్మికులు ఎదుర్కొంటున్నా సమస్యలపై కథనాలు రాసి అశేష ప్రజానీకం మద్దతును సురగోన్నాడు కోల్ బెల్టు ప్రాంతాలలో అధికార పార్టీలకు ఉతమిచ్చే పత్రికలు కొనసాగుతున్న ఆ కాలంలోనే ఆయన పేదల ప్రజాపక్షం వహించి గుర్తింపు పొందాడు తెలంగాణ ఉద్యమం మువ్వెత్తున సాగుతున్న సందర్భంలో వేలాది మంది సింగరేణి కార్మికులు పాల్గొన్న సకల జనుల సమ్మె కు నాయకత్వం వహించారు. ముందుండి ఉద్యమాన్ని నడిపించారు ఆయన నమ్మిన సిద్ధాంతం కొరకు చివరివరకు నిలిచాడని ఆయన మరణం కష్టజీవులకు ముఖ్యంగా ప్రాతికేయ రంగానికి తీరని లోటు అన్నారు. కామ్రేడ్ మునీర్ జోహార్లు అనిపిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సంతాప సభకు జి ఎల్ బి కే ఎస్ ( ఐ ఎఫ్ టి యు) రామగుండం రీజియన్ అధ్యక్షులు బి అశోక్ అధ్యక్షత వహించగా ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఈ నరేష్, ఐ రాజేశం, డి బుచ్చమ్మ , ఎడ్ల రవికుమార్,బండ పద్మ, రాజనర్సు, ధర్మేం దర్, శ్రీనివాస్ దుర్గం పోచయ్య, సమ్మక్క, సారయ్య, నారాయణ, బానయ్య , నవీన్. తదితరులు పాల్గొన్నారు.

## టాయిలెట్స్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా..

మూడు నెలల్లో ఓపెనింగ్ అంటిరి..

ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 30** చెన్నూరు శాసన సభ్యులుగా ఎన్నికైన అనంతరం మందమర్రి మార్కెట్ లో గల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో.. ప్రజల సౌకర్యార్థం గత సంవత్సరం జనవరి 21వ తేదీన,చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ టాయిలెట్స్ కి శంకుస్థాపన చేసి,మూడు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పిన మీరు టాయిలెట్స్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా..అని ప్రశ్నించారు.బహుజన సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. వెంటనే టాయిలెట్స్ పనులు పూర్తి చేసి,ప్రజ వినియోగంలోకి తేవాలన్నారు.లేనియెడల మందమర్రి పట్టణ ప్రజలతో కలిసి,నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



**అగ్నిధారన్యూస్, మందమర్రి మండలం మే 30** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని మామిడి గట్టు గ్రామ శివారులో గత వారం పది రోజుల నుండి ఈదురు గాలులకు చెట్టు వేర్లతో సహా విద్యుత్ వైర్లపై పడింది. దానిని సదరు విద్యుత్ అధికారులు చుట్టుపక్కలవారు చూసి చూడనట్లుగా వెళుతున్నారు. విద్యుత్ తీగలపై చెట్టు ఒరిగి . ఉన్నా సరే...విద్యుత్ అధికారులు ఆ లైన్ గుండానే విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. ఒకవేళ ఎక్కువ గాలి వచ్చి ఆ తీగలు తెగితే ఆ దారి గుండా రాకపోకలు సాగించే ప్రయాణికులకు కచ్చితంగా ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ఇప్పటికైనా సదరు విద్యుత్ శాఖ అధికారులు నిద్ర మత్తు వదిలి వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలి.

## వివాహానికి ఆర్థిక సాయం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలంలో శుక్రవారం జరిగిన ఓ వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 21000 ఆర్థిక సహాయంతో పాటు పట్టుచీర కానుకగా ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, దశరథ్ నాయక్ అందించారు. ఆయనతో పాటు కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఏ పేదింటి ఆడపడుచుకు వివాహానికి ఇబ్బంది అయిన ఆదుకోవడానికి తన ట్రస్ట్ ఉందని తెలిపారు. ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేదింటి ఆడపడుచు వివాహానికి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ డైరెక్టర్ లయక్ అలీ రైతు సమితి అధ్యక్షులు మంగళపల్లి నరసింహ మాజీ వార్డు సభ్యులు రామచంద్రయ్య హెచ్ఆర్ మహేష్ కుమార్ గౌడ్ నాయకులు సాలె పాండు పాండు నాయక్ మహేష్ గౌడ్ అంజి రాజా జగన్ యాదవ్ శంకర్ శ్రీకాంత్ శ్రీను వెంకటేష్ శ్రీను నాయక్ వరికుప్పల కృష్ణ వరికుప్పల వెంకటేష్ బోసు యాదయ్య వరికుప్పల అంజయ్య రేవల్లి యాదయ్య గండికోట నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గంలో తలకొండపల్లి మండలం పాతకోటతండా గ్రామపంచాయతీకి చెందిన గర్భిణీ స్త్రీలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి తలకొండపల్లి ఉప్పల వెంకటేష్ సహకారంతో పాతకోట తండా గ్రామపంచాయతీలో మెడికల్ కిట్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ అలివేలు జీర్య నాయక్, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు గోపి నాయక్, యూత్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్, డాకు నాయక్, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని పెద్దాపూర్ ఉబ్బల గట్టు తండా గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచి బుజ్జి సాజ్న. నాయక్ ,ఆశ వర్కర్ గర్భిణీ స్త్రీలు గ్రామ పెద్దలు మహిళలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బిజినెస్

## బంగారం నిల్వలను పెంచిన ఆర్బీఐ




బంగారం సురక్షితమైన పెట్టుబడి ఎంపికలలో ఒకటిగా పరిగణిస్తారు. అలాగే ఇది విదేశీ మారక నిల్వలలో ముఖ్యమైన భాగం. ప్రపంచ అస్థిరతను, డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో ఆర్బీఐ బంగారంలో తన వాటాను పెంచుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ రికార్డు స్థాయిలో బంగారాన్ని కొనుగోలు చేసింది. ఆర్బీఐ వార్షిక నివేదిక ప్రకారం.. మార్చి 31, 2025 నాటికి మొత్తం 879.58 మెట్రిక్ టన్నుల బంగారం ఉంది. ఇది ఒక సంవత్సరం క్రితం 822.10 మెట్రిక్ టన్నులు. అంటే, ఎఫ్‌వై25లో 57.48 మెట్రిక్ టన్నుల పెరుగుదల ఉంది. ఎఫ్‌వై25 లో ఆర్బీఐ తన బంగారు నిల్వలను పెంచడమే కాకుండా ప్రపంచ స్థాయిలో భారతదేశ ఆర్థిక బలాన్ని కూడా బలోపేతం చేసింది. నివేదిక ప్రకారం, మార్చి 31, 2024 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారం విలువ రూ. 2,74,714.27 కోట్లు. ఇది మార్చి 31, 2025 నాటికి రూ.4,31,624.80 కోట్లకు పెరిగింది. అంటే 57.12 శాతం పెరుగుదల ఉంది. ఈ పెరుగుదలకు రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది 57.48 మెట్రిక్ టన్నుల అదనపు బంగారం కొనుగోలు, రెండవది అంతర్జాతీయ బంగారం ధరల పెరుగుదల. అలాగే డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గడం. మార్చి 31, 2025 నాటికి బ్యాంకింగ్ శాఖ వద్ద మొత్తం 568.20 మెట్రిక్ టన్నుల బంగారం ఉంది. గత సంవత్సరం ఇది 514.07 మెట్రిక్ టన్నులు. 2024లో 308.03 మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ఇష్యూ విభాగంలో మార్చి 31, 2025 నాటికి 311.38 మెట్రిక్ టన్నుల బంగారం ఉంది. బంగారం సురక్షితమైన పెట్టుబడి ఎంపికలలో ఒకటిగా పరిగణిస్తారు. అలాగే ఇది విదేశీ మారక నిల్వలలో ముఖ్యమైన భాగం. ప్రపంచ అస్థిరతను, డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో ఆర్బీఐ బంగారంలో తన వాటాను పెంచుతోంది. ఈ సంవత్సరం ఆర్‌బిఐ బ్యాలెన్స్ షీట్ 8.2 శాతం పెరిగి రూ.70.47 లక్షల కోట్ల నుంచి రూ.76.25 లక్షల కోట్లకు చేరుకుంది. ఈ పెరుగుదలకు ప్రధాన కారణం దేశీయ, విదేశీ పెట్టుబడుల పెరుగుదలతో పాటు బంగారు నిల్వలు వేగంగా పెరగడం.

## ఓలా ఎలక్ట్రిక్ నష్టాలు రెట్టింపు




ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ భారీ నష్టాలను మూటగట్టుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.870 కోట్ల నికర నష్టాలు చవి చూసింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.416 కోట్ల నష్టాలతో పోల్చితే రెట్టింపు పైగా పెరగడం గమనార్హం. గడిచిన క్యూ4లో కంపెనీ రెవెన్యూ కూడా 59.48 శాతం క్షీణించి రూ.611 కోట్లకు పరిమితమయ్యింది. 2023-24 ఇదే క్యూ4లో ఏకంగా రూ.1,508 కోట్ల రెవెన్యూ సాధించింది. 2024-25లో మొత్తంగా రూ.4,645 కోట్ల రెవెన్యూ నమోదు చేయగా.. ఇంతక్రితం ఏడాదిలో ఏకంగా రూ.5,126 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. క్రితం క్యూ4లో కంపెనీ అమ్మకాలు 51,375 యూనిట్లకు పరిమితమయ్యాయి. 2023-24 ఇదే త్రైమాసికంలో 1.15 లక్షల యూనిట్ల అమ్మకాలు చేసింది. ద్విచక్ర ఇవి అమ్మకాల్లో గతేడాది వరకు నెంబర్ వన్‌గా ఓలా ఎలక్ట్రిక్ ఇటీవల మార్కెట్ వాటాలో మూడో స్థానానికి పడిపోయింది. టీవీఎస్ మోటార్, బజాజ్ ఆటో ప్రథమ, ద్వితీయ స్థానాల్లోకి వచ్చాయి.

# నోట్ల ముద్రణకు ఆర్‌బీఐ ఏడాదిలో ఎంత ఖర్చు చేస్తుంది?




ఇక 50 పైసలు, ఒక రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయలు, 10 రూపాయలు, 20 రూపాయల నాణేలు చెలామణిలో ఉన్నాయి. నకిలీ నోట్లకు సంబంధించి 2024-25లో బ్యాంకింగ్ రంగంలో స్వాధీనం చేసుకున్న మొత్తం నకిలీ భారతీయ కరెన్సీ నోట్లలో.. ఆర్‌బిఐకి నోట్ల ముద్రణ ఖరీదైనదిగా మారుతోంది. ఒక సంవత్సరంలో ఖర్చు గణనీయంగా పెరిగింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు నోట్ల ముద్రణ వ్యయం వార్షిక ప్రాతిపదికన దాదాపు 25 శాతం పెరిగి రూ.6,372.8 కోట్లకు చేరుకోగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.5,101.4 కోట్లుగా ఉంది. గురువారం విడుదలైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2024-25 వార్షిక నివేదిక ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చెలామణిలో ఉన్న బ్యాంకు నోట్ల విలువ, పరిమాణం వరుసగా ఆరు శాతం, 5.6 శాతం పెరిగాయి. నివేదిక ప్రకారం, 2024-25లో రూ. 500 బ్యాంకు నోట్ల వాటా 86 శాతంగా ఉంది. ఇది విలువ పరంగా స్వల్పంగా తగ్గింది. మొత్తం బ్యాంకు నోట్లలో పరిమాణం పరంగా చూస్తే, రూ.500 డినామినేషన్ నోట్లు అత్యధికంగా 40.9 శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపింది. దీని తరువాత రూ.10 డినామినేషన్ నోట్ల వాటా 16.4 శాతంగా ఉంది. చెలామణిలో ఉన్న మొత్తం బ్యాంకు నోట్లలో తక్కువ విలువ కలిగిన బ్యాంకు నోట్ల (రూ. 10, రూ. 20, రూ. 50) వాటా 31.7 శాతం. 2000 రూపాయల నోట్లను చెలామణి నుండి ఉపసంహరించుకోవడం మే 2023లో ప్రారంభమైంది. ఇది గత ఆర్థిక సంవత్సరం కూడా కొనసాగింది. ప్రకటన సమయంలో చెలామణిలో ఉన్న రూ.3.56 లక్షల కోట్లలో 98.2 శాతం మార్చి 31, 2025 నాటికి బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి వచ్చాయి. 2024-25లో చెలామణిలో ఉన్న నాణేల విలువ, పరిమాణం వరుసగా 9.6 శాతం. అలాగే 3.6 శాతం పెరిగాయి. అలాగే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో చలామణిలో ఉన్న ఈ-రూపాయి విలువ 334 శాతం పెరిగింది. చెలామణిలో ఉన్న కరెన్సీలో నోట్లు, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీలు, నాణేలు ఉన్నాయి. ప్రస్తుతం, రూ.2, రూ.5, రూ.10, రూ.20, రూ.50, రూ.100, రూ.200, రూ.500, రూ.2000 విలువల నోట్లు చెలామణిలో ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఇకపై రూ.2, రూ.5, రూ.2000 డినామినేషన్ల బ్యాంకు నోట్లను ముద్రించడం లేదు.

# ఆ ఎఫ్‌డీ పథకాల్లో వడ్డీ ఎంతో స్పెషల్..!



ఇటీవల చాలా ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను తగ్గించాయి. ముఖ్యంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ సంవత్సరం రెండుసార్లు రెపో రేటును తగ్గించింది. ఇది బ్యాంకుల ఎఫ్‌డీ రేట్లను కూడా ప్రభావితం చేసింది. అయితే కొన్ని బ్యాంకులు ఇప్పటికీ పెట్టుబడిదారులను ఆకర్షించడానికి ప్రత్యేక ఎఫ్‌డీ పథకాలను అందిస్తున్నాయి. ఇవి సాధారణ ఎఫ్‌డీల కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తున్నాయి. స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ అనేది వాస్తవానికి పరిమిత కాలానికి ప్రారంభించబడిన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం. దీని కాలపరిమితి కూడా ప్రత్యేకంగా ఉంటుంది. 444 రోజులు, 400 రోజులు లేదా 300 రోజుల వ్యవధితో ఈ పథకాలను బ్యాంకులు అందిస్తాయి. సాధారణంగా బ్యాంకులు అందించే ఎఫ్‌డీ వడ్డీ రేట్ల కంటే ఈ స్కీమ్స్‌లో వడ్డీ రేట్లు అధికంగా ఉంటాయి. ఈ స్కీమ్ పరిమిత కాలానికి అందుబాటులో ఉంటుంది. కాబట్టి త్వరిత నిర్ణయం తీసుకోవడం ద్వారా పెట్టుబడి పెట్టడానికి ఒక అవకాశమని నిపుణులు చెబుతున్నాయి. అలాగే తక్కువ రిస్క్ పెట్టుబడి ఎంపికగా స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్స్ ఉంటాయి. సీనియర్ సిటిజన్లు, సూపర్ సీనియర్ సిటిజన్లు అదనపు వడ్డీ రేటు ప్రయోజనాన్ని పొందవచ్చు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన అమృత్ వృష్టి యోజన కింద 444 రోజుల వ్యవధితో స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్‌ను అందుబా టులో ఉంది. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్స రానికి 6.85 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.35 శాతం వడ్డీ ఇస్తున్నారు. అలాగే సూపర్ సీనియర్ సిటి జన్లకు సంవత్సరానికి 7.45 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ నూతన వడ్డీ రేట్లు మే 16, 2025 నుండి అమల్లోకి వచ్చా యి. కెనరా బ్యాంక్ రూ.3 కోట్ల కంటే తక్కువ మొత్తాలకు 444 రోజుల ఎఫ్‌డీ స్కీమ్ అందుబాటులో ఉంచింది. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.75 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ రేట్లు ఏప్రిల్ 10, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా స్క్వేర్ డ్రైవ్ డిపాజిట్ పథకం కింద 444 రోజుల ఎఫ్‌డీ స్కీమ్ అందుబాటులో ఉంచింది. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 7.10 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.60 శాతం వడ్డీ రేట్లను అందిస్తున్నారు. సూపర్ సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.70 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ సవరించిన రేట్లు మే 5, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇండియన్ బ్యాంక్‌నకు సంబంధించిన ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్ ఐఎన్‌డీ సెక్యూర్ 444 రోజులకు అందుబాటులో ఉంచారు. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 7.15 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.65 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.90 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ పథకం 2025 సెప్టెంబర్ 30 వరకు ఖాతాదారులకు అందుబాటులో ఉండనుంది.

# స్పోర్ట్స్

## ఇంగ్లండ్ పర్యటనలో తొలి ఇన్నింగ్స్‌లోనే సత్తా చాటిన కరుణ్ నాయర్



దేశవాలీ క్రికెట్‌లో పరుగుల వరద పారించి ఎట్టకేలకు భారత జట్టులో చోటు సంపాదించిన కరుణ్ నాయర్.. ఇంగ్లండ్ పర్యటనలో తన తొలి ఇన్నింగ్స్‌లోనే సత్తా చాటాడు. ఇంగ్లండ్ లయన్స్, భారత్-ఏ మధ్య ఇవాళ (మే 30) ప్రారంభమైన తొలి నాలుగు రోజుల అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో కరుణ్ అర్ధ సెంచరీతో మెరిశాడు. ఈ మ్యాచ్‌లో వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన కరుణ్ 85 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత-ఏ జట్టు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగింది. భారత జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ కమ్ కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ 8 పరుగులకే ఔటయ్యాడు. ఆతర్వాత మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ కరుణ్ నాయర్‌తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో జైస్వాల్ కూడా 24 పరుగుల వద్ద ఔటయ్యాడు. జైస్వాల్ ఔటయ్యాక ఇన్నింగ్స్ నిర్మించే బాధ్యతను కరుణ్ నాయర్ తీసుకున్నాడు. కరుణ్.. సర్ఫరాజ్ సహకారంతో అద్భుతంగా బ్యాటింగ్ చేసి భారత జట్టును గౌరవప్రదమైన స్కోర్ దిశగా తీసుకెళ్తున్నాడు. 44 ఓవర్ల అనంతరం భారత జట్టు స్కోర్ 158/2గా ఉంది. కరుణ్ 66, సర్ఫరాజ్ 48 పరుగుల వద్ద క్రీజ్‌లో ఉన్నారు.

కాగా, కరుణ్ నాయర్‌కు ఇంగ్లండ్‌లో మంచి ట్రాక్ రికార్డు ఉంది. గతంలో ఇక్కడ కౌంటీలు ఆడిన కరుణ్.. 21 ఇన్నింగ్స్‌ల్లో ఓ డబుల్ సెంచరీ, ఓ సెంచరీ, 7 అర్ధ సెంచరీల సాయంతో 1025 పరుగులు చేశాడు.

2024 అక్టోబర్ నుంచి ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కరుణ్ స్కోర్లు..

66లి (ప్రస్తుత మ్యాచ్), 135, 86, 6, 45, 29, 122, 105, 3, 4, 39, 123, 85

ఇదిలా ఉంటే, 33 ఏళ్ల కరుణ్ నాయర్ ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడాడు. ఈ లీగ్‌లో తన తొలి మ్యాచ్‌లోనే కరుణ్ ఆకట్టుకున్నాడు. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చిరస్మరణీయమైన ఇన్నింగ్స్ (40 బంతుల్లో 89బీ 12 ఫోర్లు, 5 సిక్సర్లు) ఆడాడు.

ఈ మ్యాచ్ మినహా కరుణ్ ఈ సీజన్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అయినా దేశవాలీ క్రికెట్‌లో ట్రాక్ రికార్డు కారణంగా కరుణ్‌కు ఇంగ్లండ్ టూర్‌కు పిలుపు అందింది. ఇంగ్లండ్ లయన్స్‌తో రెండు అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లకు, ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్ మ్యాచ్‌లకు కరుణ్ ఎంపికయ్యాడు.

గతేడాది కాలంగా భారత క్రికెట్ సర్కిల్స్‌లో కరుణ్ పేరు మార్మోగిపోతుంది. ఈ మధ్యకాలంలో అతను ఫార్మాట్లకతీతంగా చెలరేగిపోతున్నాడు.

ఈ ఏడాది విజయ్ హజారే వన్డే టోర్నీలో 9 మ్యాచ్‌లు ఆడి నమ్మశక్యంకాని సగటుతో (389.50) 779 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు ఉన్నాయి.

ఈ ఏడాది రంజీ ట్రోఫీలోనూ కరుణ్ అదే జోష్‌ను కొనసాగించాడు. 16 ఇన్నింగ్స్‌ల్లో 57.33 సగటున 4 సెంచరీల సాయంతో 860 పరుగులు చేసి విదర్భ జట్టును ఛాంపియన్‌గా నిలపడంలో కీలక పాత్ర పోషించాడు.

కరుణ్ అరివీర భయంకరమైన ఫామ్ సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలోనూ కొనసాగింది. ఈ టోర్నీలో కరుణ్ 6 ఇన్నింగ్స్‌ల్లో 177.08 స్ట్రయిక్‌రేట్‌తో 42.50 సగటున 255 పరుగులు చేశాడు. ఇందులో 3 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

## ఇంగ్లండ్ ఓపెనర్ల విధ్వంసకర శతకాలు



వెస్టిండీస్ మహిళల క్రికెట్ జట్టుతో ఇవాళ (మే 30) జరుగుతున్న తొలి వన్డేలో ఇంగ్లండ్ ఓపెనర్లు ట్యామీ బేమౌంట్, యామీ జోన్స్ చెలరేగిపోయారు. ఈ ఇద్దరూ విధ్వంసకర శతకాలతో విరుచుకుపడ్డారు. ఈ జోడీ తొలి వికెట్‌కు 222 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పింది. బేమౌంట్ 107 (104 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లు), యామీ జోన్స్ 122 పరుగులు (121 బంతుల్లో 15 ఫోర్లు, సిక్సర్) చేసి ఔటయ్యారు. 41 ఓవర్ల తర్వాత ఇంగ్లండ్ స్కోర్ 262/3గా ఉంది. కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్ (8), సోఫియా డంక్లీ (6) క్రీజ్‌లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేస్తుంది. కాగా, మూడు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌ల కోసం వెస్టిండీస్ మహిళల క్రికెట్ జట్టు ఇంగ్లండ్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో టీ20 సిరీస్ ఇదివరకే ముగియగా.. వన్డే సిరీస్ ఇవాళ ప్రారంభమైంది. టీ20 సిరీస్‌ను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసిన ఇంగ్లండ్.. వన్డే సిరీస్‌ను కూడా అదే తరహాలో ముగించాలని భావిస్తుంది. మే 30, జూన్ 4, 7 తేదీల్లో మూడు వన్డేలు వేర్వేరు వేదికల్లో జరుగనున్నాయి.

## ఐపీఎల్ ఫైనల్‌లో విరాట్ కోహ్లీ కీలక ఇన్నింగ్స్ ఆడతాడు: ఏబీ డివిలియర్స్



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ -2025 సీజన్‌లో భాగంగా.. పంజాబ్ కింగ్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుల మధ్య గురువారం క్వాలిఫయర్-1 మ్యాచ్ జరిగింది. ఏకపక్షంగా సాగిన ఈ లో స్కోరింగ్ గేమ్‌లో ఎనిమిది వికెట్ల తేడాతో బెంగళూరు విజయం సాధించింది. ఈ సీజన్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లిన మొదటి జట్టుగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 14.1 ఓవర్లలో కేవలం 101 పరుగులకే ఆలౌటైంది. తర్వాత ఛేదన ప్రారంభించిన ఆర్సీబీ 10 ఓవర్లకు 2 వికెట్లు నష్టపోయి 106 పరుగులు చేసింది. కానీ ఈ మ్యాచ్‌లో కోహ్లీ తన బ్యాట్‌తో (12) విఫలమయ్యాడు. ఇది అభిమానులను కాస్త నిరాశపరిచింది. అయితే ఆర్సీబీ మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్ మాత్రం విరాట్‌కు మద్దతుగా నిలిచాడు. ఫైనల్స్‌లో ఈ ఛేజ్ మాస్టర్ తప్పకుండా కీలక ఇన్నింగ్స్ ఆడతాడని జోస్యం చెప్పాడు. అలాగే ఆర్సీబీ తప్పకుండా ఐపీఎల్ ట్రోఫీని సొంతం చేసుకుంటుందని ధీమా వ్యక్తంచేశాడు. 'విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్‌లో పెద్దగా పరుగులు చేయలేకపోయాడు. అయినా ఇబ్బందేమీ లేదు. అతడు కచ్చితంగా ఫైనల్ మ్యాచ్‌లో కీలకమైన ఇన్నింగ్స్ ఆడతాడు. ఈ విషయంలో నాకు ఎటువంటి అనుమానమూ లేదు. అతడు ఆడుతుంటే చూడ్డానికి నేనెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అని ఏబీ డివిలియర్స్ అన్నాడు. అలాగే ఆర్సీబీ జట్టు గురించి కూడా అతడు తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'నాకు తెలిసి 2011లో ఐపీఎల్ టైటిల్ గెలిచేందుకు అద్భుతమైన అవకాశం ఉండేది. అలాగే అందరూ 2016 సీజన్ గురించి కూడా మాట్లాడుతున్నారు. కానీ గతాన్ని మరిచిపోవాలి. ప్రస్తుతం ఆర్సీబీ ఎక్కడ ఉంది. 2025లో ఫైనల్‌కు చేరుకుంది. టైటిల్‌ను కైవసం చేసుకునేందుకు చాలా చేరువలో ఉంది. జూన్ 3న జరగనున్న తుదిపోరులో ఆర్సీబీ తప్పకుండా విజయం సాధిస్తుంది. ప్రపంచస్థాయి ఆటగాడైన జోష్ హేజిల్‌వుడ్ రాకతో ఆర్సీబీ బౌలింగ్ యూనిట్ బలంగా మారింది. అతడు మాకు కీలకమైన ఆటగాడు. అలాగే భువనేశ్వర్ కుమార్ కూడా చక్కగా బౌలింగ్ చేస్తున్నాడు' అని డివిలియర్స్ విశ్లేషించాడు.



# విజయ్ దేవరకొండకు కాంతారావు స్మారక పురస్కారం

## స్పందించిన నటుడు

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నటుడు విజయ్ దేవరకొండకి 'కాంతారావు స్మారక పురస్కారం' ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తనకు ఈ అవార్డు ప్రకటించడంపై విజయ్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలియజేస్తూ విజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నాకు కాంతారావు స్మారక పురస్కారం రావడం చాలా గౌరవంగా ఉంది. నట ప్రపూర్ణ కాంతారావు గారి పేరు మీద ఈ అవార్డు రావడం నా అదృష్టం. తెలంగాణ ప్రభుత్వానికి, జ్యూరీకి, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికీ నా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నాను". అలాగే, 2016లో వచ్చిన పెళ్లిచూపులు సినిమాకి 2వ ఉత్తమ చిత్రంగా అవార్డు రావడం కూడా సంతోషంగా ఉంది. పెళ్లిచూపులు ఎప్పటికీ నా గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది. నా అభిమానులందరికీ, ఇది మీకోసమే. మీ ప్రేమ నాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంది. నా కుటుంబ సభ్యులకి, డైరెక్టర్స్‌కి, నా టీమ్‌కి.. ఈ ప్రయాణంలో నాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఎప్పటికీ కృతజ్ఞుడిని. ఇట్లు మీ విజయ్ దేవరకొండ అంటూ విజయ్ రాసుకోచ్చాడు.

# జార్జియాలో 'అఖండ 2'

## షూటింగ్ వీడియో వైరల్

నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న సంచలన చిత్రం 'అఖండ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా కీలక షెడ్యూల్ కోసం చిత్ర బృందం జార్జియా చేరుకుంది. అక్కడ బాలయ్యపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. 'అఖండ' సృష్టించిన ప్రభంజనం తర్వాత, దాని సీక్వెల్ 'అఖండ 2' (అఖండ 2 -తాండవం) పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర యూనిట్, ఇప్పుడు జార్జియాలోని సుందరమైన ప్రదేశాలను ఎంచుకుంది. బోయపాటి శ్రీను ఈ యాక్షన్ బ్లాక్‌లను అత్యంత భారీ ఎత్తున ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో విదేశీ ఫైటర్స్ కూడా పాల్గొననున్నారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు ఈ జార్జియా షెడ్యూల్‌లోనే బాలయ్య రెండో పాత్రకు సంబంధించిన ఒక భారీ ట్విస్ట్ కూడా రివీల్ అవుతుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా, యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నారు. బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. గతంలో 'గౌతమిపుత్ర శాతకర్ణి' షూటింగ్ కూడా జార్జియాలో జరిగింది. ఇప్పుడు 'అఖండ 2' వంటి భారీ పాన్ ఇండియా చిత్రానికి కూడా అదే లొకేషన్ ఎంచుకోవడంతో, విజువల్స్ అద్భుతంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



# వెరైటీ డ్రెస్సులో సమంత.. కళ్ళు చెదిరిపోయేలా అందాల జాతర





# ఆయన కొడుకొచ్చాడని చెప్పు

## 'భైరవం' విడుదల రోజున మంచు మనోజ్ ఎమోషనల్ పోస్ట్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం భైరవం. మంచు మనోజ్, నారా రోహిత్ కీలక పాత్రల్లో కనిపించారు. తమిళంలో సూపర్ హిట్టైన 'గరుడన్' చిత్రానికి ఇది రీమేక్‌గా వచ్చింది. 'నాంది', 'ఉగ్రం' వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన విజయ్ కనకమేడల ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధా మోహన్ ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమా సమ్మర్ కానుకగా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా నేడు విడుదల కాగా.. ఈ సందర్భంగా మంచు మనోజ్ ఆసక్తికర పోస్ట్‌ను పెట్టాడు. ఈ సినిమాకు మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ రావడంతో ఆనందంలో ఉన్న మంచు మనోజ్ ఒక ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకున్నాడు. తన తండ్రి మోహన్ బాబు పెద్ద రాయుడు ఫొటోను తీసుకుని పక్కన భైరవంలోని తన గజపతి పాత్ర ఫొటోను ఎడిట్ చేసి పెట్టాడు. దీనికి 'ఆయన కొడుకు వచ్చాడని చెప్పు' అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. మరోవైపు భైరవం సినిమా చూసిన ప్రేక్షకులు మంచు మనోజ్ కమ్ బ్యాక్ ఇచ్చాడంటూ కామెంట్స్ చేస్తున్నారు. దాదాపు ఏడేళ్ల తర్వాత మనోజ్ మంచి హిట్టు కొట్టాడంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌లో పాల్గొన్న నటి



అర్చనా సింగ్... తెలుగు ప్రేక్షకులకు ఈ పేరు కొత్తగా అనిపించినా, కన్నడ, తమిళ, మలయాళ చిత్ర పరిశ్రమల్లో ఆమె ఓ సుపరిచిత నటి. కన్నడలో కాంతామణిగా పేరొందిన అర్చనా, ఇటీవల హిమాలయాల్లోని "ఎవరెస్ట్ బేస్ క్యాంప్" సాహస యాత్రలో పాల్గొని తన ధైర్యాన్ని చాటింది. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనేదే తన లక్ష్యమని చెప్పకనే చెప్పింది. ఎం.బి.ఏ. పట్టభద్రురాలైన అర్చనా, సినిమా అవకాశాల కోసం ప్రయత్నిస్తూనే, "విప్రో", "ఐ.టి.సి. గ్రూప్ ఆఫ్ హెూటల్స్", "కింగ్ ఫిషర్", "జెట్ ఎయిర్‌లైన్స్" వంటి ప్రముఖ సంస్థల్లో ఎయిర్ హెూస్టెస్‌గా పనిచేసింది. కన్నడ, తమిళ చిత్రాల్లో నటించిన ఈ అందాల నటి, తెలుగులో "దమయంతి - కౌశిక్ వర్మ" చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం "మై ఫాదర్ - మై హీరో" అనే చిత్రంతో మలయాళంలో అరంగేట్రం చేస్తోంది, ఈ చిత్రం ఇంగ్లీష్‌లోనూ రూపొందుతోంది. శాస్త్రీయ నృత్యంలో నైపుణ్యం కలిగిన అర్చనా, సమయం దొరికినప్పుడల్లా నృత్య ప్రదర్శనలు కూడా ఇస్తుంది. కన్నడ, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్‌లలో స్వీయవంతంగా మాట్లాడే ఆమె, తెలుగు, తమిళ భాషల్లోనూ పట్టు సాధించింది. ◘

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com